MyCARE

నాతోపాటు, మార్గంలోని ప్రతి అడుగులో



“టైప్ 2 డయాబిటీస్

ఉన్న ప్రజలలో ఇన్సులిన్ గురించి
మరింత తెలుసుకుందాం.”


USV

మీరు ఆహారం తీసుకున్నప్పుడు, దానిలోని కార్బోహైడ్రేట్ గ్లూకోజ్‌గా మారుతుంది మరియు **అది రక్తప్రవాహంలోకి విడుదల చెయ్యబడుతుంది.**




మీ రక్తపు చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు,

**ప్యాంక్రియాస్ (క్లోమ గ్రంథి) ఇన్సులిన్ అని పిలవబడే ఒక హార్మోన్‌ని విడుదల చేస్తుంది.**




ఇన్సులిన్ **రక్తప్రవాహం నుండి శరీర కణాలలోకి** చక్కెర (గ్లూకోజ్)ని పంపేందుకు తోడ్పడుతుంది, ఇక్కడ గ్లూకోజ్ ఎనర్జీగా వాడబడుతుంది.




**టైప్ 2 డయాబిటీస్‌లో,**


శరీరం తను తయారుచేసే ఇన్సులిన్‌ని సరిగ్గా వాడలేకపోవచ్చు లేదా తగినంతగా ఉత్పత్తి చెయ్యకపోవచ్చు, **అందువల్ల రక్తప్రవాహంలో చాలా చక్కెరను వదిలిపెడుతుంది.**




ఇది క్రమేపీ **మూత్ర పిండాల వ్యాధి, చూపు నష్టం మరియు గుండె జబ్బుకి** దారి తీస్తుంది.




అందుచేతనే, టైప్ 2 డయాబిటీస్ ఉన్న వ్యక్తులకు, నోటిద్వారా డయాబిటీస్ మందులను తీసుకున్నా నియంత్రణ పొందనివారికి, **రోజువారీ ఎక్స్టర్నల్ (బాహ్య) ఇన్సులిన్‌ని ఇవ్వవలసి ఉంటుంది**, తద్వారా వారి రక్తపు చక్కెర సాధారణ రేంజ్‌లో ఉంటుంది.



**ఎక్స్‌టర్నల్ (బాహ్య) ఇన్సులిన్** థెరపీ అనేది శరీరం సాధారణంగా తయారుచేసే **ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయంగా** ఉంటుంది మరియు ఇది శరీరానికి సహజంగా ఉంటుంది.




డయాగ్నోసిస్ (రోగనిర్ధారణ) తర్వాత త్వరగా ఇన్సులిన్‌ని ప్రారంభిస్తే, అది **ఇన్సులిన్‌ని తయారుచేసే కణాలకు విశ్రాంతినిచ్చి, భద్రపరచి ఉంచుతుంది**, మరియు డయాబిటీస్ సంబంధిత ఉపద్రవాలను నిరోధిస్తుంది.



## ఇవాళ అనేక రకాల ఇన్సులిన్ లభ్యమౌతున్నాయి.

మీకు అవసరమయ్యే ఇన్సులిన్ మరియు దాని ఫ్రీక్వెన్సీ (తరచుదనం) అనేవి మీ జీవనశైలి, రక్తపు చక్కెర స్థాయిలు మరియు ఇతర మందులను పరిగణించిన తర్వాత మీ డాక్టరు ద్వారా ప్రిస్క్రైబ్ చెయ్యబడతాయి.




పైన చూపించిన చిత్రం నిదర్శనాపూర్వక ఉద్దేశానికి మాత్రమే.



గుర్తుంచుకోండి, **ఇన్సులిన్ సురక్షితమైన మరియు విశ్వసనీయమైన నేస్తం.**
ఇది మీరు సంతోషంగా, దీర్ఘకాలపు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు తోడ్పడుతుంది.

# MyCARE

నాతోపాటు, మార్గంలోని ప్రతి అడుగులో

## రెఫరెన్స్


1. వాట్ ఈజ్ డయాబిటీస్. సిడిసి (2021) https://www.cdc.gov/diabetes/basics/diabetes.html#:~:text=Diabetes%20is%20a%20chronic%20(long,your%20pancreas%20to%20release%20Insulin నుండి రిట్రీవ్ చేసిన తేదీ 6 జూలై 2022.

2. ద హిస్టరీ ఆఫ్ ఏ వండర్‌ఫుల్ థింగ్ వియ్ కాల్ ఇన్సులిన్/ ఏడిఏ/ డయాబిటీస్ ఆర్గ్ (2019). https://www.diabetes.org/blog/history-wonderful-thing-we-call-insulin#:~:text=In%201921%2C%20a%20young%20surgeon,millions%20of%20people%20with%20diabetes నుండి రిట్రీవ్ చేసిన తేదీ 6 జూలై 2022.



**Disclaimer:**
"The guide/presentation/content/literature is for general information, guidance and educational purposes only and is not complete or exhaustive. The guide/presentation/content/literature is not intended or implied to replace or substitute any current practice and or advice/guidance/diet provided by healthcare professionals. This guide/presentation/content/literature does not constitute any treatment/therapy/medication/diet/opinions for any patients who are on diabetes medication, the patients are required to prior consult their healthcare professional before acting on any change on treatment/therapy/ medication/diet and or opions. USV Private Limited makes no representations as to accuracy, completeness, correctness, suitability or validity of any information contained in this guide/presentation/content/literature and will not be liable for any losses, injuries or damages arising from its use."

ప్రజాహితం కోరి జారీ చేస్తున్నవారు USV